ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 343 | పేజీలు: 6 | వెల: రూ.3/- | సోమవారం 23 మార్చి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



## ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా..
# రైతుల విషయంలో వెనుకంజ వేయటం లేదు

**రైతు భరోసా నిధులు విడుదల**

**తొలి విడతగా రూ.3,600 కోట్లు విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి**

**70 లక్షల మంది రైతుల ఖాతాలకు నిధులు విడుదల చేసిన సీఎం**

**ఆదివారం బ్యాంకులకు సెలవు వల్ల రైతుల ఖాతాల్లో ఇవాళ జమకానున్న రైతుభరోసా**

**మిగతా నిధులు రెండు విడతల్లో విడుదల చేయనున్న ప్రభుత్వం**

**హైదరాబాద్, మార్చి 22 (ప్రభాత ఉదయం):**

రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రారంభించింది. దీనికి సంబంధించిన నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ పథకం కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందించనున్నారు. దీనికోసం రూ.9 వేల కోట్లను ప్రభుత్వం సమకూర్చుకుంది. సిద్దిపేట జిల్లా నర్మెటలో ఆదివారం జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రుల సమక్షంలో సీఎం ఈ నిధులను విడుదల చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి, ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా రైతుల విషయంలో వెనకంజ వేయటం లేదని పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలు అభివృద్ధికి అవరోధంగా మారాయని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా, రైతు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా నిధులను మొత్తం 3 విడతల్లో పూర్తి చేస్తామని, 45 రోజుల్లో 3 విడతల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేయనున్నామని వెల్లడించారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి, రుణమాఫీ కూడా చేశామని గుర్తు చేసిన సీఎం, వరికి బోనస్ ఇస్తున్నామని, వరదల వల్ల నష్టపోతే పరిహారం ఇస్తున్నామని వివరించారు. రైతుల కోసం ఇప్పటివరకు రూ.1.40 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు.

పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలి: తెలంగాణ ప్రాంతం ..మిగతా 2లో

## నగదు ₹10 లక్షలు దాటితే
# పాన్ వివరాలు తప్పనిసరి
**ఏప్రిల్ 1 నుంచి కొత్త పరిమితులు**



**న్యూఢిల్లీ, మార్చి 22 (ప్రభాత ఉదయం):**

ప్రధాని నరేంద్ర మోదీ అరుదైన మైలురాయిని చేరుకున్నారు. మనదేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా వ్యవహరించిన రికార్డును ప్రధాని మోదీ ఆదివారం రోజు సొంతం చేసుకున్నారు. సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డును మోదీ అధిగమించారు. సీఎంగా 8,930 రోజుల పాటు సేవలను అందించిన రికార్డు పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉండేది. మార్చి 22 (ఆదివారం) నాటికి గుజరాత్ సీఎంగా, దేశ ప్రధానిగా ప్రభుత్వాధినేత హోదాలలో నరేంద్ర మోదీ 8,931 పనిదినాలను పూర్తి చేసుకున్నారు. దీంతో పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డు బద్దలైంది.

**దీర్ఘకాలం పాటు గుజరాత్ సీఎంగా సేవలు**

దీర్ఘకాలం పాటు గుజరాత్ సీఎంగా వ్యవహరించిన

చేపట్టింది. లావాదేవీ పరిమితులను గణనీయంగా పెంచింది. కొత్త ఆదాయపు పన్ను చట్టం-2025 అమలులో భాగంగా కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) ఆదాయపు పన్ను నిబంధనలు-2026ను నోటిఫై చేసింది. ఇందులో భాగంగా పాన్‌కు సంబంధించిన లావాదేవీ పరిమితులను సవరించింది. ఏప్రిల్ 1 నుంచి ఈ మార్పులు అమల్లోకి రానున్నాయి.

ఒక ఆర్థిక సంవత్సరంలో ఖాతాలో రూ.10 లక్షలు లేదా ..మిగతా 2లో

# అవమానాలు ఇక చాలు
## కాంగ్రెస్‌లో కొనసాగలేను
**లేఖ విడుదల చేసిన జీవన్‌రెడ్డి**

**25న కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో సమావేశమవుతా**

**భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా: జీవన్‌రెడ్డి**



**హైదరాబాద్, మార్చి 22 (ప్రభాత ఉదయం):**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి పార్టీని వీడాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. గత 20 నెలలుగా పార్టీలో తీవ్ర అవమానాలు, మానసిక క్షోభ అనుభవిస్తున్నానని, ఇకపై కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్టు ..మిగతా 2లో

# కేసీఆర్‌కు దూరదృష్టి లేక అప్పులపాలు చేశారు
## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి: మహేష్ కుమార్ గౌడ్



**ఇచ్చిన మాటప్రకారం సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు: సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఇచ్చిన మాటప్రకారం రైతు సంక్షేమ చర్యలు చేపట్టారు**

**హైదరాబాద్, మార్చి 22 (ప్రభాత ఉదయం):**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు రాష్ట్ర అభివృద్ధిపై దూరదృష్టి, విజన్ లేక ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా నాశనం చేశారని పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హోటల్ వివేరాలో డిసిసి నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అప్పుల వల్ల నేటికీ 6500 కోట్ల రూపాయలు వడ్డీలు చెల్లించాల్సి వస్తుందన్నారు. 10 ఏళ్లు పరిపాలించి 8 లక్షల కోట్ల రూపాయల అప్పుడు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి తోశారన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే అవకాశాలు వాటి అంతట అవే వస్తాయన్నారు. భారతదేశ నిర్మాణంలో రాహుల్ గాంధీ కుటుంబం కీలక పాత్ర పోషించిందన్నారు. దేశ నిర్మాణంలో బిజెపి నాయకుల కుటుంబ సభ్యుల పాత్ర ఎక్కడ ఉందని ప్రశ్నించారు. కొద్దో గొప్పో సావర్కర్ గురించి చెప్పుకుంటే బ్రిటిష్ వారి కాళ్ళ వద్ద మోకరిల్లిన సంఘటనలు మాత్రమే ఉన్నాయన్నారు.

బిజెపి చెప్పుకునే నాయకులు లేక కాంగ్రెస్ పార్టీ నాయకులైన సర్దార్ వల్లభాయ్ పటేల్ ను సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. బిఆర్ఎస్ ..మిగతా 2లో

## ప్రధాని మోదీ
# మరో అరుదైన రికార్డు
**అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా ఉన్న వ్యక్తిగా ఘనత**

**ప్రభుత్వాధినేత హోదాలో ప్రధాని మోదీ 8,931 పనిదినాలు**

**2001 నుంచి 2014 మధ్యకాలంలో నాలుగుసార్లు గుజరాత్ సీఎంగా సేవలు**

**సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డు బద్దలు**




**న్యూఢిల్లీ, మార్చి 22 (ప్రభాత ఉదయం):**

ప్రధాని నరేంద్ర మోదీ అరుదైన మైలురాయిని చేరుకున్నారు. మనదేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా వ్యవహరించిన రికార్డును ప్రధాని మోదీ ఆదివారం రోజు సొంతం చేసుకున్నారు. సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డును మోదీ అధిగమించారు. సీఎంగా 8,930 రోజుల పాటు సేవలను అందించిన రికార్డు పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉ ండేది. మార్చి 22 (ఆదివారం) నాటికి గుజరాత్ సీఎంగా, దేశ ప్రధానిగా ప్రభుత్వాధినేత ..మిగతా 2లో

## భారత్‌కు చేరుకున్న మరో
# భారీ ఎల్పీజీ నౌక

**సుమారు 16,714 టన్నుల ఎల్పీజీతో న్యూ మంగళూరు పోర్ట్‌కు చేరుకున్న నౌక-**

**అమెరికాలోని నెదర్ల్యాండ్ పోర్ట్ నుంచి భారత్‌కు చేరుకున్న పైక్సిస్ పయనీర్ నౌక**

**ఎల్పీజీని దిగుమతి చేసుకున్న 'ఏజిస్ లాజిస్టిక్స్ లిమిటెడ్' సంస్థ**



## ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా..

# రైతుల విషయంలో వెనుకంజ వేయటం లేదు




**మొదటి పేజీ తరువాయి...**

నిజాం కాలంలోనే వాణిజ్య పంటలకు ప్రసిద్ధిగా ఉండేదని గుర్తు చేసిన సీఎం, రాష్ట్రంలో పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలని పిలుపునిచ్చారు. గతంలో రంగారెడ్డి జిల్లాలో కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు బాగా పండించే వారని, రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల రంగారెడ్డి జిల్లా పంటల సాగు తగ్గిందన్నారు. ఫలితంగా కూరగాయలు, పండ్లు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే కేంద్రం 50 లక్షల టన్నుల వరి మాత్రమే కొంటామని చెప్తోందన్న ఆయన, పంట మార్పిడి ద్వారా మాత్రమే వ్యవసాయం లాభసాటి అవుతుందని స్పష్టం చేశారు.

సిద్దిపేటలో నిర్మించిన ఫ్యాక్టరీ కొడంగల్‌లోనూ నిర్మించాలని మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేస్తున్నా. అంకాపూర్ రైతులను ఆదర్శంగా తీసుకుని రైతులంతా ముందుకెళ్లాలి. తెలంగాణలో ఒక్కో జిల్లా, ఒక్కో పంటకు ప్రసిద్ధి. తెలంగాణలో సారవంతమైన భూములున్నాయి. కష్టపడే రైతులు ఉన్నారు. మన పంటలను ఎగుమతి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. - రేవంత్ రెడ్డి, సీఎం

తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 73 లక్షల మంది రైతులున్నారు. వీరందరికీ తొలి విడతలో ఒక ఎకరం వరకు సాయం అందించనున్నారు. దీనికోసం రూ.3,590 కోట్లు ఆదివారం ఆర్బీఐ ద్వారా బ్యాంకులకు, అటు నుంచి రైతులకు చేరవేయనున్నారు. అయితే ఆదివారం సెలవు కావడంతో ఈ నిధులు సోమవారం అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో జమవుతాయి. రెండో విడతగా ఇరవై రోజుల అనంతరం రూ.2,650 కోట్లు, తర్వాత మూడో విడతగా రూ.2,760 కోట్లు విడుదల చేయనున్నారు. తెలంగాణలోని మొత్తం రైతుల్లో 24.32 లక్షల మందికి ఎకరం వరకు వ్యవసాయ భూమి ఉంది. మిగిలిన 48.68 లక్షల మందికి ఎకరం కంటే ఎక్కువ వ్యవసాయ భూములు ఉన్నాయి.

పంటల మార్పిడి చేస్తే బోనస్ : పంటల మార్పిడిని ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనికోసం రాష్ట్రంలో అధిక కొరత, డిమాండ్ ఉన్న పంటలకు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆదివారం నర్మెటలో జరిగే రైతు ఉత్సవాల్లో కొత్త పంటలకు బోనస్‌పై విధాన నిర్ణయం ప్రకటించే అవకాశమున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రెండు సీజన్లలో 30 రకాల పంటలను పండిస్తున్నారు. వీటిని 2.14 కోట్ల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఇందులో 1.28 కోట్ల ఎకరాల్లో వరి, 50 లక్షల ఎకరాల్లో పత్తి ప్రధాన పంటలుగా వేస్తున్నారు. తర్వాత స్థానాల్లో మొక్కజొన్న, కందులు, సోయాబీన్ ఉన్నాయి. ప్రభుత్వం రెండేళ్లుగా సన్నవడ్లకు ప్రోత్సాహకం అందజేస్తోంది. దీనికోసం క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తోంది. దీనికి 2025-26 బడ్జెట్‌లో రూ.1,800 కోట్లు కేటాయించింది. ఆయిల్‌పామ్‌తో పాటు ఇతర నూనె గింజలు, మొక్కజొన్న, పసుపు, పప్పు ధాన్యాలు, వేరు శనగ పంటలకు సైతం బోనస్ ఇవ్వాలని రైతుల నుంచి డిమాండ్లు పెరగడంతో ప్రభుత్వం దానిపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# ‘ఓటర్లకు ఆ సౌకర్యాలు ఉండాలి’

**మొదటి పేజీ తరువాయి...**

ప్రాంతాల ఎన్నికల కమిషనర్లకు (సీఈఓలకు) సూచించింది. ఈ మేరకు పత్రికా ప్రకటన రిలీజ్ చేసింది.

**సీఈసీ ప్రకటనలో ఏముందంటే?**

పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, ఓటర్లు వేచి ఉండేందుకు ప్రదేశం, మరుగుదొడ్డి, తగినంత లైటింగ్, దివ్యాంగుల కోసం సరైన వాలుతో కూడిన ర్యాంప్, స్టాండర్డ్ ఓటింగ్ కంపార్ట్‌మెంట్, సరైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సీఈసీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాల, యూటీల ఎన్నికల కమిషనర్లను ఆదేశించింది. అలాగే పోలింగ్ కేంద్రంలో వేచి ఉండేవారు కూర్చొనేందుకు బెంచీలను ఏర్పాటు చేయాలని సూచించింది. ఓటర్లు గందరగోళానికి గురికాకుండా ఉండేందుకు, అలాగే వారి అవగాహన కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఒకే రకమైన నాలుగు ఓటరు సౌకర్యాల పోస్టర్‌లను ప్రదర్శించాలని కోరింది. ఈ పోస్టర్‌లో పోలింగ్ కేంద్రం వివరాలు, అభ్యర్థుల జాబితా, అనుమతించే ఐడెంటిటీ ప్రూఫ్స్ జాబితా, ఓటింగ్ ప్రక్రియ వివరాలు ఉండాలని చెప్పింది.

ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు తమ పోలింగ్ బూత్ నంబరును, ఓటరు జాబితాలోని క్రమ సంఖ్యను కనుగొనడంలో సహాయపడటానికి బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓ)/వీఏబీ) అందుబాటులో ఉంటాలని సీఈఓ పేర్కొంది. ఓటర్లు పోలింగ్ ప్రాంగణానికి సమీపిస్తున్నప్పుడు వీఏబీలు ఓటర్లకు అవసరమైన సూచనలు, సహాయం చేయాలని సూచించింది. అలాగే పోలింగ్ స్టేషన్ ప్రవేశ ద్వారం వెలుపల ఓటర్ల కోసం మొబైల్ ఫోన్ డిపాజిట్ సౌకర్యం కల్పించాలని స్పష్టం చేసింది. ఓటర్లు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించే ముందు తమ ఫోన్‌ను (స్విచ్ఛాఫ్ చేసి) అక్కడి వాలంటీర్‌కు ఇచ్చి, ఓటేసిన తర్వాత మళ్లీ ఫోన్‌ను తీసుకోవచ్చని వెల్లడించింది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు సౌకర్యాలను కల్పించాలని ఆదేశించింది. ఓటర్లకు ఎలాంటి ఆటంకాలు లేని, ఆహ్లాదకరమైన ఓటింగ్ అనుభవాన్ని అందించేందుకు, పోలింగ్ తేదీలకు చాలా ముందుగానే అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించింది.

# అవమానాలు ఇక చాలు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రకటించారు. ఈ మేరకు జగిత్యాల జిల్లాకు చెందిన తన ముఖ్య అనుచరులు, కార్యకర్తలకు ఆయన ఒక లేఖ రాశారు. “అవమానాలు భరిస్తూ పార్టీలో కొనసాగలేను” అని ఆ లేఖలో తన ఆవేదనను జీవన్‌రెడ్డి వ్యక్తం చేశారు. పార్టీలో తనకు రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తున్నారని, ఇది మానసికంగా ఎంతో బాధించిందని ఆయన వాపోయారు. తన భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై త్వరలోనే స్పష్టత ఇస్తానని జీవన్‌రెడ్డి తెలిపారు. స్థానిక నేతలు, కార్యకర్తలతో సమావేశమై, వారి సలహాలు సూచనలు తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం ప్రకటిస్తానని లేఖలో పేర్కొన్నారు. “నా రాజకీయ ప్రస్థానంలో మీ తోడు, మార్గదర్శనం కావాలి” అని ఆయన కార్యకర్తలను కోరారు.

జీవన్‌రెడ్డి రాజీనామా ప్రకటనతో ఆయన ఏ పార్టీలో చేరతారనే దానిపై జగిత్యాల జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఆయన నిర్ణయం స్థానిక రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.



# ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొన్న ద్విచక్రవాహనం.. ఇద్దరు మృతి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

గద్వాల- రాయిచూర్ జాతీయ రహదారి మార్గంలో శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఓ ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడిక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. కర్ణాటక రాష్ట్రం దేవునిపల్లి గ్రామానికి చెందిన ఉల్లిగప్ప (40) , తిమ్మప్ప(38) లు ఐజ నుంచి బైక్ పై తమ సొంత గ్రామం దేవునిపల్లికి వెళ్తున్నారు. ఈ క్రమంలో బలిగెర గ్రామ శివారులో బైక్ ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఢీ కొట్టింది. దీంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. గట్టు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భారత్‌కు చేరుకున్న మరో భారీ ఎల్‌పీజీ నౌక

**న్యూఢిల్లీ, మార్చి 22 (ప్రభాత ఉదయం):**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ మరో ఎల్‌పీజీ నౌక భారత్‌కు చేరుకుంది. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం, నెదర్లాండ్ పోర్ట్ నుంచి పైక్సిస్ పయనీర్ అనే భారీ ఎల్‌పీజీ నౌక కర్ణాటకలోని న్యూ మంగళూరు పోర్ట్‌కు చేరుకుంది. ఈ నౌక సుమారు 16,714 టన్నుల ద్రవీకృత పెట్రోలియం గ్యాస్‌ను మోసుకొచ్చింది. ‘ఏజిస్ లాజిస్టిక్స్ లిమిటెడ్’ కోసం దీన్ని దిగుమతి చేసుకున్నారు. ఫిబ్రవరి 14న అమెరికా నుంచి బయలుదేరిన ఈ నౌక, సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఈ తెల్లవారుజామున మంగళూరు తీరానికి చేరుకుంది. గల్ఫ్ దేశాల నుంచి ఇంధన సరఫరాకు ఆటంకాలు ఏర్పడుతున్న నేపథ్యంలో, అమెరికా వంటి దేశాల నుంచి అందుతున్న ఈ సరఫరా భారత్‌కు ఎంతో కీలకం కానుంది. రాబోయే వారంలో మరిన్ని నౌకల ద్వారా న్యూ మంగళూరు పోర్ట్ మొత్తం 72,700 టన్నుల ఎల్‌పీజీని అందుకోనుంది. ఇక్కడి నుంచి పైప్‌లైన్ల ద్వారా బెంగళూరుతో పాటు ఇతర ప్రాంతాలకు వంటగ్యాస్ సరఫరా చేయనున్నారు.

**కేంద్ర నౌకాయాన మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన**

మరోవైపు, కేంద్ర నౌకాయాన మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. మార్చి 14 నుంచి 31 వరకు క్రూడ్ ఆయిల్, ఎల్‌పీజీ సరుకు రవాణాకు సంబంధించిన ఛార్జీలను న్యూ మంగళూరు పోర్టు మాఫీ చేసినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా మాట్లాడారు. దేశంలోని ఏ పోర్టులోనూ రద్దీ లేదని స్పష్టం చేశారు. సరుకు రవాణా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని తెలిపారు.

మరోవైపు, పశ్చిమాసియా ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో ఉన్న భారత నౌకల భద్రతపై ప్రభుత్వం నిశితంగా పర్యవేక్షణ కొనసాగిస్తోందని అధికారులు తెలిపారు. మొత్తం 22 భారతీయ నౌకల్లో ఉన్న 611 మంది నావికులు సురక్షితంగా ఉన్నారని వెల్లడించారు. గడిచిన 24 గంటల్లో ఎటువంటి సముద్ర ప్రమాదాలు జరిగినట్లు నివేదికలు లేవని తెలిపారు.

**ఎల్‌పీజీ వినియోగదారుల ఆందోళన చెందాల్సిన అవసరంలేదు!**

ఇదిలా ఉండగా, ఇంధన సరఫరాల విషయంలో కూడా కేంద్రం ప్రజలకు భరోసా కల్పించింది. ఎల్‌పీజీ సంక్షోభంలో మెరుగుదల కనిపించిందని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రజలు భయాందోళనలతో చేసే బుకింగ్స్ చాలా వరకు తగ్గాయని తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ మాట్లాడారు. గురువారం రోజున కేవలం 55 లక్షల ఎల్‌పీజీ బుకింగ్స్ మాత్రమే నమోదయ్యాయని వెల్లడించారు. దేశవ్యాప్తంగా సరఫరాకు ఎటువంటి కొరత లేదని, అన్ని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు. ఎల్‌పీజీ వినియోగదారులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

**భారత్‌కు చేరుకుంటున్న నౌకలు**

కొద్దిరోజుల క్రితం కూడా ఎల్‌పీజీ నౌక ఒకటి భారత్‌కు చేరుకుంది. శివాలిక్ అనే ట్యాంకర్ భారత్‌లోని గుజరాత్ ముంద్రా పోర్ట్‌కు వచ్చింది. ఈ నౌకలో దాదాపు 45,000 మెట్రిక్ టన్నుల గ్యాస్ భారత్‌కు వచ్చిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అంతకుముందు, సుమారు 80 వేల మెట్రిక్ టన్నుల క్రూడ్ ఆయిల్‌తో వస్తోన్న ‘జగ్ లడ్కీ’ నౌక భారత్‌కు చేరుకుంది. హర్మూజ్ జలసంధికి ఇరువైపులా వందలాది నౌకలు చిక్కుకుపోగా, ఆ మార్గంలో భారత నౌకలు వెళ్లేందుకు అనుమతిస్తామని ఇరాన్ ఇదివరకే పేర్కొంది. ఈ క్రమంలో రెండు భారత జెండాలు ఉన్న ఎల్పీజీ నౌకలు రెండురోజుల క్రితం సురక్షితంగా హర్మూజ్ జలసంధిని దాటాయి. అందులో ఒకటి శివాలిక్ కాగా, మరొకటి నందాదేవి. శివాలిక్ తాజాగా భారత్ చేరుకోగా, మంగళవారం ఉదయం ‘నందాదేవి’ అనే నౌక కూడా 45 వేల మెట్రిక్ టన్నుల గ్యాస్‌ను తీసుకొని కాండ్లా పోర్టుకు చేరుకుందని అధికారులు తెలిపారు.

## కేసీఆర్‌కు దూరదృష్టి లేక

# అప్పులపాలు చేశారు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రభుత్వం పదేళ్లలో 40,000 ఉద్యోగాలకు మించి ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 67 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో పేద ప్రజలకు అధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు. అర్హులైన పేద కుటుంబంలో కుటుంబ పెద్ద మరణిస్తే 5 లక్షల రూపాయల బీమా పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. బిఆర్ఎస్ తెలంగాణలో ఇక మొలిచే అవకాశం లేదని రాష్ట్ర ప్రజలు కూకటివేళ్లతో సహా పెకిలించేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి, మున్సిపల్ చైర్ పర్సన్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ మరో అరుదైన రికార్డు

**మొదటి పేజీ తరువాయి...**



హోదాలలో నరేంద్ర మోదీ 8,931 పనిదినాలను పూర్తి చేసుకున్నారు. దీంతో పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డు బద్దలైంది.

**దీర్ఘకాలం పాటు గుజరాత్ సీఎంగా సేవలు**

దీర్ఘకాలం పాటు గుజరాత్ సీఎంగా వ్యవహరించి రికార్డు నరేంద్రమోదీ పేరిట ఉంది. సీఎంగా సేవలు అందించే అవకాశం ఆయనకు నాలుగుసార్లు లభించింది. 2001 అక్టోబరు 7 నుంచి 2002 డిసెంబరు 22 వరకు, 2002 డిసెంబరు 22 నుంచి 2007 డిసెంబరు 22 వరకు, 2007 డిసెంబరు 23 నుంచి 2012 డిసెంబరు 20 వరకు, 2012 డిసెంబరు 20 నుంచి 2014 మే 22 వరకు నాలుగు దఫాలు ఆయన సీఎంగా వ్యవహరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జన్మించిన తొలి ప్రధానమంత్రిగానూ మోదీ నిలిచారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సాధించిన ఘన విజయాల్లో మోదీ పాత్రే కీలకం.

**దేశ వికాసం కోసమే పనిచేశాను : మోదీ**

ప్రభుత్వాధినేత హోదాలో 25వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా 2025 అక్టోబరులో దేశ ప్రజలకు ప్రధాని మోదీ ధన్యవాదాలు చెప్పారు. 2001లో గుజరాత్ సీఎంగా ప్రమాణం చేసినప్పటి నుంచి ఇప్పటిదాకా ప్రజల జీవితాలను మెరుగుపర్చేందుకు, దేశ వికాసం కోసమే తాను పనిచేశానని ఆయన తెలిపారు. భీకర భూకంపం నుంచి గుజరాత్ రాష్ట్రం కొద్దికొద్దిగా కోలుకుంటున్న తరుణంలో తాను తొలిసారి గుజరాత్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశానని, అది చాలాపెద్ద పరీక్షా కాలమని మోదీ గుర్తుచేసుకున్నారు. ఆ సమయానికి గుజరాత్‌ను రాజకీయ అస్థిరత, సూపర్ సైక్లోన్ విపత్తు, దారుణమైన కరువులు కుదిపేశాయని చెప్పారు. ఈ సవాళ్లను చూసి, ఎలాగైనా గుజరాత్ రాష్ట్రాన్ని పునర్ నిర్మించాలని తాను లక్ష్యంగా పెట్టుకున్నానని ఆయన తెలిపారు. కొత్త ఆశ, కొత్త శక్తితో సీఎంగా తొలి టర్మ్‌లో పనిచేశానని మోదీ పేర్కొన్నారు.

**అమ్మ సలహాలే నా ప్రజా జీవితానికి మార్గదర్శకాలు**

పేదల కోసమే పనిచేయమని, ఎన్నడూ లంచం తీసుకోవద్దని తల్లి ఇచ్చిన సలహాలే తన ప్రజా జీవితానికి మార్గదర్శనాన్ని అందించాయని ప్రధాని మోదీ గతేడాది అక్టోబరులో తెలిపారు. తన పాలన వల్ల కరువు ప్రభావిత, ఆర్థిక బలహీన గుజరాత్ రాష్ట్రం సుపరిపాలనకు పవర్ హౌజ్‌గా మారిపోయిందన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల రంగాల్లో రాష్ట్రం ఎంతో పురోగతిని సాధించిందని ఆయన పేర్కొన్నారు. భారతదేశం పాలనాపరమైన, విశ్వాసపరమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న వేళ 2013లో తనను ప్రధానమంత్రి అభ్యర్థిగా బీజేపీ ప్రకటించిందని మోదీ తెలిపారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో భారత ప్రజలంతా కలిసి తమ పార్టీకి పట్టం కట్టారన్నారు. గత 11 ఏళ్ల పాలనలో 25 కోట్ల మందికిపైగా దేశ ప్రజలను పేదరికం నుంచి బయటికి తీసుకొచ్చానని ఆయన చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో అత్యంత ప్రధానమైన ఆర్థిక శక్తిగా భారత్ అవతరించిందన్నారు. నారీ శక్తి, యువ శక్తి, రైతుల సాధికారత కోసం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మోదీ పేర్కొన్నారు. దేశ రాజ్యాంగ విలువలకు బలమిచ్చే వికసిత భారత్ సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# నగదు ₹10 లక్షలు దాటితే పాన్ వివరాలు తప్పనిసరి

**మొదటి పేజీ తరువాయి...**

అంతకంటే ఎక్కువ నగదు ఒకేసారి లేదా విడతల వారీగా జమ చేసినా, ఉపసంహరించుకున్నా పాన్ వివరాలు ఇకపై ఇవ్వాల్సి ఉంటుంది. ఒకటే బ్యాంకు లేదా వేర్వేరు బ్యాంకుల్లో జరిగినా ఈ నిబంధన వర్తిస్తుంది. ప్రస్తుతం ఒక రోజులో రూ.50 వేలు దాటితేనే పాన్ అడుగుతున్నారు.

**స్థిరాస్తి కొనుగోళ్లు**

ఇళ్లు, స్థలాల కొనుగోలు, అమ్మకం, బహుమతి లేదా ఉమ్మడి డెవలప్‌మెంట్ ఒప్పందాల విషయంలో లావాదేవీ విలువ రూ.20లక్షలు దాటితే ఇకపై పాన్ తప్పనిసరి. ప్రస్తుతం ఈ పరిమితి రూ.10 లక్షలుగా ఉంది. స్థిరాస్తి ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఈ పరిమితిని రెట్టింపు చేయడం గమనార్హం.

**వాహనాల కొనుగోలు**

ద్విచక్ర వాహనం సహా ఏ మోటారు వాహనమైనా, దాని ధర రూ.5 లక్షలు మించితే కొనుగోలుదారుడు పాన్ సమర్పించాల్సి ఉంటుంది. పాత చట్టంలో ద్విచక్ర వాహనాలకు ఈ నిబంధన లేదు. కార్లకు, ఇతర మోటారు వాహనాలకు ధరతో సంబంధం లేకుండా పాన్ సమర్పించాల్సి వచ్చేది. కొత్తగా రూ.5 లక్షల పరిమితిని తీసుకొచ్చారు.

**హోటళ్లు, ఈవెంట్లు, రెస్టారెంట్ బిల్లులు**

హోటళ్లు లేదా రెస్టారెంట్ల బిల్లులు, కన్వెన్షన్ సెంటర్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలకు చేసే చెల్లింపులు రూ.లక్ష దాటితే ఇకపై పాన్ సమర్పించాలి. ప్రస్తుతం హోటల్, రెస్టారెంట్ బిల్లు రూ.50 వేలు దాటితే పాన్ ఇవ్వాల్సి వస్తోంది. ఈ మొత్తాన్ని రెట్టింపు చేశారు.

**బీమా ప్రీమియం**

ప్రస్తుతం బీమా పాలసీ కొనుగోలు సమయంలో వార్షిక ప్రీమియం రూ.50వేలు దాటితేనే పాన్ అడుగుతున్నారు. ఇకపై ప్రతి పాలసీకి పాన్ సమర్పించడం తప్పనిసరి.



బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తీలో సమావేశమైన హిందూ సమ్మేళనం ప్రతినిధులు

# హిందూ సమ్మేళనంను జయప్రదం చేయాలి

## బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తీలో ఏప్రిల్ 5న సమ్మేళన సభ

**రాజేంద్రనగర్, మార్చి21 (ప్రభాత ఉదయం)**

కాటేదాన్ డివిజన్ పరిధిలోని నాలుగు బస్తీలైన బుద్వేల్ రైల్వే స్టేషన్ నేతాజీ నగర్ శ్రీరామ్ నగర్ వెంకటేశ్వర కాలనీల ప్రజలు హిందూ సమ్మేళనం కమిటీ వేసుకొనిఅధ్యక్షులుగా విశ్రాంత ఉద్యోగి ఎద్దుల ప్రభాకర్ రెడ్డి ని ఎన్నుకున్నారు.సభా స్థలం...ఏప్రిల్ 5వ తేదీన తలపెట్టిన హిందూ సమ్మేళన సభ డివిజన్ పరిధిలోనివెంకటేశ్వర కాలనీ బొద్రాయి చౌరస్తాలో కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. హిందువులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మన ఐక్యతను చాటి సభను విజయవంతం చేయాలనీ కోరారు .సుమారు 3 వేల మందితో సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు .కమిటీ సభ్యులుగా...సురేష్ ,గణేష్ ,చిరంజీవి, నారాయణ, మహేష్ గౌడ్, దత్తు, జైపాల్ ,బాలకృష్ణ రెడ్డి ,రామారావు,సలహాదారులుగా సుధాకర్ గౌడ్ ,మాధవ రెడ్డి,రాజు ,జగన్ ,స్వామి గౌడ్, డాక్టర్ కృష్ణ ,మురళి కృష్ణ గౌడ్ ,అనంత రెడ్డి లు వ్యవహరిస్తారని కమిటీ నిర్వాకలు తెలిపారు.





# ఈనెల 27-29వ తేదీలలో ఐజేయు ప్లీనరీ

**రాజేంద్రనగర్,మార్చి22(ప్రభాత ఉదయం)**

ఈనెల 27-29వ తేదీలలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ప్లీనరీని పురస్కరించుకొని ఇవ్వాళ హైదరాబాద్ లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్,మీడియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్‌హో ఇండియాలు సంయుక్తంగా"సోషల్ మీడియా ప్రభావం-మంచీ,చెడూ"అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు వక్తగా ప్రముఖ వెబ్ సైట్ దివైర్ వ్యవస్థాపక ఎడిటర్ ఎం.కె.వేణు హాజరై ప్రసంగించారు.ఈ సదస్సుకు సీనియర్ పాత్రికేయులు సోమశేఖర్ అధ్యక్షత వహించగా మెఫీ మేనేజింగ్ ట్రస్టీ,ఐజేయు మాజీ అధ్యక్షులు డి.అమర్ స్వాగతోపన్యాసం చేసారు.రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కే.విరాహత్ అలీ,కే.రాంనారాయణ,ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఏ.మాజీద్,జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శులు కే.శ్రీకాంత్ రెడ్డి,వి.యాదగిరిలతో పాటు పలువురు పాత్రికేయులు,సామాజిక కార్యకర్తలు హాజరయ్యారు.









శాలివాహన చక్రవర్తి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కుమ్మర సంఘం నాయకులు .. కొల్లూరి అర్జున్

# కుమ్మరులు రాజకీయంగా ఎదగాలి కొల్లురి అర్జున్

**రాజేంద్రనగర్, మార్చి 22 (ప్రభాత ఉదయం)**

శాలివాహనడి స్ఫూర్తితో కుమ్మరులు రాజ్యాధికారం చేపట్టాలని గ్రేటర్ హైదరాబాద్ కుమ్మరి సంఘం యువత అధ్యక్షులు కొల్లురి అర్జున్ అన్నారు. శాలివాహన చక్రవర్తి జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాలివాహనుడు కుమ్మరుల మ ద్దుబిడ్డ అని, చారిత్రాత్మక పురుషుడని, భారతదేశం ను పాలించిన రాజులలో గొప్పవాడని, ఈ వీరుని పేరున శాలివాహన శకం ప్రారంభమైందని గుర్తు చేశారు. కుమ్మరులు ఐఖ్యం కావాలని, శాలివాహనున్ని ఆదర్శంగా తీసుకుని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని కోరారు.

# కత్తి పోట్లకు గురైన యువకుడు

**రాజేంద్రనగర్, మార్చి 22 (ప్రభాత ఉదయం) :**



మద్యం సేవించి పరిసర ప్రాంతాల్లో న్యూసెన్స్ చేయడం ఏమిటని ప్రశ్నించినందుకు కత్తితో పొడిచి పరారైన సంఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది . ఇన్స్ పెక్టర్ కె నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం .... వెస్ట్ బెంగాల్ ప్రాంతానికి చెందిన లోక్మాన్ అలీ (30) అక్బర్ హిల్స్ లో నివాసం ఉంటున్నాడు . మెహరబ్ హోటల్లో పని చేసుకుంటూ అక్బర్ హిల్స్ లో ఉంటున్నాడు ఆదివారం 4 గంటల ప్రాంతంలో అదే ప్రాంతానికి చెందిన రోషన్ (30 ) తాగిన మైకంలో చాకుతో కడుపులో పొడిచాడు . గాయాలతో ఉన్న లోక్మాన్ అలిని చికిత్స నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు వన్ అండ్ హాఫ్ ఇంచ్ లోతు గుచ్చుకున్నదని ఇలాంటి ప్రాణాన్ని లేదని డాక్టర్లు ధృవీకరించారు





ర్యాలీ నిర్వహిస్తున్న జీహెచ్ ఎం సీ అధికారులు, సిబ్బంది

# అత్తాపూర్ సర్కిల్ లో స్వచ్ఛ సండే కార్యక్రమం

**రాజేంద్రనగర్, మార్చి 22 (ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ లో ఆదివారం స్వచ్ఛ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ వి సమ్మయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పర్యావరణ పరిరక్షణపై ప్రజలలో అవగాహన కల్పిస్తు ర్యాలీ నిర్వహించారు. సాయిబాబానగర్ లోని నర్సాబాయి కుంట నుంచి కాటేదాన్ మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్యకరమైన జీవనానికి పరిశుభ్రమైన పరిసరాలు అవసరమని నినాధాలు చేశారు. అత్తాపూర్ పరిధిలోని చెరువుల వద్ద పరిశుభ్రత పనులు నిర్వహించారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలన్నారు.

# శాలివాహనుడి స్ఫూర్తితో కుమ్మరులు ఐక్యతతో ముందుకు సాగాలి: కొల్లూరి అర్జున్

**రాజేంద్రనగర్, మార్చి21 (ప్రభాత ఉదయం)**



శాలివాహన చక్రవర్తి స్ఫూర్తితో కుమ్మరులు ఐక్యంగా ముందుకు వచ్చి రాజ్యాధికారం సాధించాలని గ్రేటర్ హైదరాబాద్ కుమ్మరి సంఘం యువ అధ్యక్షుడు కొల్లూరి అర్జున్ పిలుపునిచ్చారు. ఆదివారం శాలివాహన జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ పైగల శాలివాహనుడి విగ్రహానికి కుల బంధువులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాలివాహనుడు కుమ్మరుల ముద్దుబిడ్డగా, చారిత్రక మహానుభావుడిగా నిలిచాడని తెలిపారు.ఆయన పేరుమీదే శాలివాహన శకం ప్రారంభమైందని పేర్కొన్నారు.శాతవాహన వంశానికి చెందిన శాలివాహనుడు దక్షిణ భారతదేశంతో పాటు ఉత్తర భారతదేశాన్ని పాలించి విక్రమార్కున్ని ఓడించాడని అన్నారు. గౌతమిపుత్ర శాతకర్ణి, పులోమావి,యజ్ఞశ్రీ శాతకర్ణి వంటి రాజులు దేశానికి సేవలు అందించారని గుర్తుచేశారు.కుమ్మరులు ఐక్యంగా చైతన్యంతో ముందుకు సాగి, శాలివాహనుడిని ఆదర్శంగా తీసుకుని ఆత్మగౌరవంతో హక్కుల సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# బడ్జెట్‌లో బీసీలకు తీరని అన్యాయం

## మైలార్ దేవుపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్

## బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది..

## బీసీలను ఓటు బ్యాంక్‌గా చూస్తోంది..

**రాజేంద్రనగర్, మార్చి21 (ప్రభాత ఉదయం)**



కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం చేసిందని,కామారెడ్డి డిక్లరేషన్‌కు తూట్లు పొడిచిందని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ కురుమ ఆరోపించారు. ఆదివారం కాటేదాన్ డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్ లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి కాంగ్రెస్ పార్టీ మరోసారి బీసీలను మోసం చేసిందని విమర్శించారు. అధికారంలోకి రావడానికి బీసీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుందని ఆరోపించారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరిట అనేక హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ అంశాన్ని తేల్చకుండా కాలయాపన చేస్తోందని దుయ్యబట్టారు.స్థానిక సంస్థలు,ప్రభుత్వ ఉద్యోగాలు,కాంట్రాక్టుల్లో రిజర్వేషన్ల విషయాన్ని గవర్నర్ ప్రసంగంలో, బడ్జెట్‌లో ప్రస్తావించక పోవడం బీసీల పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందన్నారు.బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధ హోదా ఇవ్వాలని ప్రకటించిన ప్రభుత్వం ఆ అంశాన్ని పూర్తిగా పక్కన పెట్టిందని విమర్శించారు.కామారెడ్డి డిక్లరేషన్‌కు పాతర వేసిన కాంగ్రెస్ పార్టీకి బీసీ సమాజం తగిన సమయంలో బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026 బడ్జెట్‌లో బీసీ సమాజానికి తీవ్ర అన్యాయం జరిగిందని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి కాంగ్రెస్ పార్టీ మరోసారి బీసీలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు.ఐదు సంవత్సరాల్లో బీసీలకు లక్ష కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, ఈ బడ్జెట్‌లో కేవలం 3.85 శాతం మాత్రమే కేటాయించి,అది కూడా 12,551 కోట్లకు పరిమితం చేయడం దారుణం.గత రెండు సంవత్సరాల్లో కేటాయించిన నిధుల్లో కూడా 20 శాతం కంటే తక్కువ ఖర్చు చేయడం ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెడుతోంది అని విమర్శించారు. బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధ హోదా ఇవ్వాలని ప్రకటించిన ప్రభుత్వం ఆ అంశాన్ని పూర్తిగా పక్కన పెట్టిందని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ శంకరమ్మను ఆదుకోవాలి : జైపాల్ రెడ్డి

**రాజేంద్రనగర్, మార్చి 22 (ప్రభాత ఉదయం)**



ఈ నెల 8న రోడ్డు ప్రమాదానికి గురైన పారిశుధ్య కార్మికురాలు ఎస్ శంకరమ్మ ను ఆదుకోవాలని మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్రెడ్డి కోరారు. గాయపడ్డ ఎస్ శంకరమ్మ ను గగన్పహడ్ లోని ఆమె నివాసంలో జైపాల్ రెడ్డి పరమార్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాస్త్రీపురం లో మ ఖ్యమంత్రి కార్యక్రమం ఉ oదని ఉదయాన్నే కార్మికులందరు రావాలని అత్తాపూర్ సర్కిల్ అధికారులు పిలువడంతో పనికి వెళుతున్న సమయంలో గగన్పహడ్ కు చెందిన భవానీ శ్రామిక మహిళ సంఘం సభ్యురాలు ఎస్ శంకరమ్మ కు రోడ్డు ప్రమాదం జరిగిందన్నారు. ఆమె తలకు బలమైన గాయమైందని, కాలు, చేతులు విరిగాయని గుర్తు చేశారు. శంకరమ్మ కు ప్రమాదం జరిగిందని చెప్పినా అధికారులు ఇప్పటి వరకు రాలేదన్నారు. ఆదివారం డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యకు తెలుపడంతో ఆయన డీఈ తిరుపతి, ఏఈ ఆశీశ్ లను శంకరమ్మ ఇంటికి పంపించారన్నారు. శంకరమ్మ ను మున్సిపల్ అధికారులు ఆదుకోవాలన్నారు. కార్మికుల చేత ఇష్టానుసారంగా పనులు చేయించకుండ వారిని వీధులను శుభ్రం చేయడానికి మాత్రమే వినియోగిస్తే బాగుంటుందన్నారు.

# ఉద్యోగం రావడంలేదని..యువకుడి ఆత్మహత్య

**రాజేంద్రనగర్,మార్చి22(ప్రభాత ఉదయం)**



నానావత సిద్దార్థ్

ఉద్యోగం రావడం లేదని తీవ్ర మనస్తాపనతో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో ఈ ఘటన చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గోపాల్,మణెమ్మలు బతుకుదెరువు కోసం వనపర్తి జిల్లా తూర్పు తండాలో నివాసముండే దంపతులు శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీకి వలస వచ్చి దినసరి కూలీలుగా పనిచేస్తున్నారు.వీరి పెద్ద కుమారుడు ననావత్ సిద్ధార్థ్(27) డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు.ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఉద్యోగం రావడం లేదు.దీంతో పాటు వ్యక్తిగతంగా కొన్ని పలు కారణాలతో సతమతమయ్యాడు.తల్లిదండ్రులు ఇద్దరు శనివారం కూలి పనులకు వెళ్లడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో సాయంత్రం ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.తల్లిదండ్రులు రాత్రి 8 గంటలకు ఇంటికి వచ్చి ఎంత పిలిచినా డోర్ తీయకపోవడంతో తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లారు.అప్పటికే సిద్ధార్థ్ మృతి చెందాడు.దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉ స్మానియా ఆసుపత్రికి తరలించారు.మృతుడి తమ్ముడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఓఆర్ఆర్‌పై లారీని ఢీకొట్టిన కారు.. ఒకరు మృతి,మరో ఒకరికి తీవ్రగాయాలు

**రాజేంద్రనగర్,మార్చి22(ప్రభాత ఉదయం)**



ప్రమాదంలో నుజ్జు నుజ్జు అయిన కారు

ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.ఈ ఘటన హిమాయత్ సాగర్ సమీపంలో ఓ విషాద సంఘటన జరిగింది.ఈ ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోగామరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. హిమాయత్ సాగర్ వద్ద ఒక్కసారిగా ముందు వెళ్తున్న లారీని..కారు అత్యంత వేగంతో వచ్చి ఢీకొట్టింది.ఎస్సై రాఘవేందర్ తెలిపిన వివరాల ప్రకారం..కర్మాన్ ఘాట్ కు చెందిన దిరజ్ వెంకటసాయిరామ్ (35) తన స్నేహితుడితో కలిసి శంషాబాద్ నుంచి గచ్చిబౌలి వైపు కారులో వెళ్తుండగా ముందు వెళుతున్న లారీని వెనుక నుంచి కారు అతివేగంగా ఢీకొట్టింది.కారు ముందు భాగం లారీ కిందకు దూసుకుపోవడంతో,కారులో ప్రయాణిస్తున్న ధీరజ్ అక్కడికక్కడే మృతిచెందాడు.మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది.స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చెరువులశుభ్రతకు కాలనీవాసులుభాగస్వాములు కావాలి







స్వచ్ఛ ఆదివారం కార్యక్రమంలో భాగంగా పీరం చెరువు శుభ్రత చేపట్టిన జిహెచ్ఎంసి అధికారులు

## జోనల్ కమిషనర్ మంద మకరంద్

**బండ్లగూడ, మార్చి 21(ప్రభాత ఉదయం)**

చెరువుల శుభ్రతకు కాలనీవాసులు భాగస్వాములు కావాలని జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ జోనల్ కమిషనర్ మందు మకరంద్ అన్నారు. ఆదివారం ప్రభుత్వం చేపట్టిన 99 డేస్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా స్వచ్ఛా ఆదివారం సండే కార్యక్రమం భాగంగా రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడ జాగిర్‌లో పీరంచెరువు వద్ద కమ్యూనిటీ భాగస్వామ్యంతో లేక్ క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాజోనల్ కమిషనర్ మందు మకరంద్ మాట్లాడుతూ... సంపూర్ణ పారిశుద్ధ్యనికి ప్రజలు సహకరించినప్పుడే ఆరోగ్యవంతమైన జీవితం లభిస్తుంది అన్నారు. చెత్తను పరిసర ప్రాంతాల్లో పారబోయకుండా చెత్త సేకరణ ఆటో బాయికి అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డెప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి , డీపీవో స్వాతి, ట్రైనీ గ్రూప్-1 ఆఫీసర్లు, యూసీడీ టీమ్, ఎంటమాలజీ డిపార్ట్మెంట్, శానిటేషన్ డిపార్ట్మెంట్, ఈఎంఓహెచ్ పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కూడా చురుకుగా పాల్గొని లేక్ డెవలప్‌మెంట్‌పై తమ సూచనలు తెలియజేశారు. త్వరలోనే కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించి సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించాలని నిర్ణయించారు.

అదేవిధంగా ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో డ్రోన్ సాయంతో స్ప్రేయింగ్ నిర్వహించి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు చర్యలు తీసుకున్నారు.

# మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం

### ఆరు గ్యారంటీలు,11 డిక్లరేషన్లు అన్నీ మోసమే

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 21 (ప్రభాత ఉదయం)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 బడ్జెట్లో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బాసు హన్మంతు నాయుడు ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొత్తం రూ. 3,24,234 కోట్ల బడ్జెట్లో 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు కేవలం రూ. 12,511 కోట్లు, అంటే సుమారు 3.8 శాతం మాత్రమే కేటాయించడం బీసీల గొంతుకోసినట్లేనని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచి వారి బ్రతుకులు మారుస్తామని చెప్పిన ప్రభుత్వం, వాటిని పెంచకపోగా తగ్గించి స్థానిక సంస్థల ఎన్నికలు అన్యాయం నిర్వహించడం ద్వారా మరింత చేసిందన్నారు.రాష్ట్రంలో సంపద సృష్టించేది, ఉత్పత్తి చేసేది బీసీలేనని, సగానికి పైగా పన్నులు కూడా బీసీలే చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి వర్గానికి కేవలం 3.4 శాతం నిధులు కేటాయించడం ఎలా న్యాయమని ప్రశ్నించారు. "అప్పులేమో బీసీలకు -సంపదేమో అగ్రవర్ణాలకా?" అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026 బడ్జెట్ అంకెల గారడీ తప్పా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని బాసు హనుమంతు నాయుడు విమర్శించారు. ఎస్సీ ఎస్టీలు, బీసీ, మైనారిటీలకు ఈ బడ్జెట్ న్యాయం చేయలేదు అని అన్నారు. .తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ అంతా పచ్చి అబద్దాల పుట్ట అని ఆయన అభివర్ణించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు గద్వాల జిల్లాకు ఈ బడ్జెట్ తీవ్ర నిరాశ మిగిల్చిందన్నారు. రూ.3.24లక్షల కోట్ల భారీ బడ్జెట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారే తప్పా క్షేత్రస్థాయిలో రైతులు, పేదలకు పైసా ప్రయోజనం లేదని, బడ్జెట్ మొత్తం ముఖ్యమంత్రి ప్రయోజనాల కోసమే ఉందని ఆరోపించారు. జోగులాంబ గద్వాల జిల్లాకు ఉపయోగపడే నెట్టెంపాడు, బీమా, జూరాల ప్రాజెక్టు పెండింగ్ పనులకు, కాల్వల ఆధునీకరణకు బడ్జెట్లో పైసా కేటాయించలేదన్నారు. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రిగా ఉన్నా జిల్లా ప్రాజెక్టులపై వివక్ష చూపించారని ఆరోపించారు. సాగునీటి రంగానికి ఇచ్చిన రూ.22,615 కోట్లు కేవలం పాత బకాయిలకే సరిపోతాయన్నారు. కొత్త ఆయకట్టుకు నీరు అందించే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదన్నారు. ఎకరాకు రూ.15వేలు రైతు భరోసా ఇస్తామని ఓట్లు వేయించుకొని ఇప్పుడు బడ్జెట్లో కేవలం రూ.18వేలకోట్లు కేటాయించడం రైతులను దగ్గా చేయడమే అన్నారు..తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం రెండో విడుత నిధుల గురించి బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విశ్వసనీయత, విజన్ లేదన్నారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలబెడితే, కాంగ్రెస్ పాలనలో తెలంగాణను తిరోగమనంలోకి నెట్టేశారు అని మండిపడ్డారు. ప్రభుత్వం కేవలం కాగితపు లెక్కలతో కాలక్షేపం చేస్తుందని విమర్శించారు... ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, నాయకులు జి.రాఘవేంద్ర రెడ్డి, సూర్య గౌడ్, పటేల్ జనార్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు చంటన్న,గువ్వల గోపాల్, జగదీష్, చిత్తారి కిరణ్, భాస్కర్, రాము, నరసింహులు, అప్సర్, రాజు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## యధావిధిగా ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 21 ( ప్రభాత ఉదయం)**



ఈనెల 23వ తేదీ సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని గత సోమవారం అధికారులకు జనాభా గణన శిక్షణ కార్యక్రమాలు ఉన్నందున తాత్కాలికంగా రద్దు చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని తిరిగి సోమవారం 23వ తేదీ నుండి నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ప్రజల సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ సమస్యల పట్ల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. ఇదేవిధంగా అన్ని మండల కేంద్రాలలోని తహసిల్దార్ కార్యాలయాలలో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 21 (ప్రభాత ఉదయం)**



రైలు కిందపడి వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం సాయంత్రం గద్వాల రైల్వేస్టేషన్ పరిధిలోజరిగింది. గద్వాల రైల్వే హెడ్ కానిస్టేబుల్ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గద్వాల పట్టణం నదీ అగ్రహారానికి చెందిన మునిస్వామి (42) శనివారం సాయంత్రం మేలచెర్వు రైల్వే ట్రాక్ పక్కన మృతి చెంది ఉండటాన్ని గుర్తించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆత్మహత్య చేసుకున్నాడా..?లేదా పొరపాటున పడ్డాడా అన్న అంశంపై రైల్వే పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.





## మంచుప్పుల సర్పంచ్ భర్త, ఉపసర్పంచ్, ఇతరుల పైన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంచుప్పుల గ్రామాన్ని సందర్శించిన నిజానిర్ధారణ కమిటీ

### బాధితుడు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి 40 రోజులు

### కేసు నమోదు చేయకపోవడం పాలకుర్తి ఎస్ఐ నిర్లక్ష్యానికి పరకాష్ట

### జేరిపోతుల ఉపేందర్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం యాదాద్రి జోన్ కోర్డినేటర్

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 22(ప్రభాత ఉదయం):**

జిల్లా లోని పాలకుర్తి మండలం, మంచుప్పుల గ్రామంలో ఎస్సి మాదిగ వార్డు సభ్యుడి పైన జరిగిన దాడి మీద తెలంగాణ రాష్టం అంబేద్కర్ యుజన సంఘం, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీ ఆదివారం మంచుప్పుల గ్రామంలో పర్యటించింది. ఎస్సి మాదిగ వార్డు సభ్యుడు గోగుల సంపత్ కుమార్ పైన ఫిబ్రవరి 11 వ తేదీన పాత గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచ్ భర్త బోలగలా శ్రీనివాస్ ఉపసర్పంచ్ ఉప్పలయ్య, జంగిలి సమ్మయ్య, చీలూరి శ్రీనివాస్ లు కులం పేరుతో, భౌతికంగా దాడి చేసిన సంఘటన లో గ్రామంలోని పలువురు సాక్షులను కలిసి వారి నుండి సమాచారం తీసుకున్నారు.ఈ సంఘటన లో గోగుల సంపత్ కుమార్ ను కులం పేరుతో సర్పంచ్ భర్త దూసించి నట్టు నిజ నిర్ధారణ కమిటీ పరిశీలన తెలిందని తెల్చిచెప్పారు. ఈ సందర్భంగా జేరిపోతుల ఉపేందర్ మాట్లాడుతూ మంచుప్పుల సర్పంచ్ భర్త, ఉపసర్పంచ్ ల పైన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, బాధితుడు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి 40 రోజులు దాటినా ఇప్పటి వరకు కేసు నమోదు చేయకపోవడం పాలకుర్తి ఎస్ఐ నిర్లక్ష్యానికి పరకాష్ట గా మారిందన్నారు. ఇప్పటికైనా పోలీస్ లు బాధితుడి పక్షాన నిలబడి నిందితుల పైన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలిని డిమాండ్ చేశారు. లేని పక్షం లో రాష్ట్ర, జాతీయ ఎస్సి, ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకుపోయి, బాధితుడికి న్యాయం జరిగే వరకు అంబేద్కర్ యువజన సంఘం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్, బాలల హక్కుల సంరక్షణ సంస్థ వ్యవస్థపాక అధ్యక్షులు ఎడవెల్లి సోము, స్థానిక వార్డు సభ్యులు గోలి ప్రవీణ్ రెడ్డి, పడమటింటి భాస్కర్, ఉదరి యాకన్నా, మాజీ వార్డు సభ్యులు భువండ్ల రాములు, ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు జోడు సోమన్న, ఉదరి సుధాకర్, యూత్ అధ్యక్షులు గదం మధు,కాకర్ల యాకన్నా, మైనారిటీ అధ్యక్షులు ఎస్కె ఫాషా తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల తో జిల్లా కలెక్టర్

## విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

### పరీక్షల సన్నాహకంపై విద్యార్థులకు సూచనలు

### గ్యాస్ సరఫరాలో సమస్యలపై విచారణ

### ఆహార నాణ్యతలో రాజీ లేదు -- కేజీబీవీలో హెచ్చరిక

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 22(ప్రభాత ఉదయం)**

విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ఎటువంటి రాజీ లేదని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హెచ్చరించారు.జిల్లాలోని తరిగొప్పుల మండల పరిధిలో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. గుడ్ల నాణ్యతను నీటిలో వేసి పరీక్షించి, సరైన ప్రమాణాలు పాటిస్తున్నారా? అని పర్యవేక్షించారు. అలాగే పప్పులు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకుల నాణ్యతను తనిఖీ చేసి, మెరుగైన ప్రమాణాలను పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.విద్యార్థులకు ఇచ్చే అరటిపండ్లను తూకం వేసి, తగిన పరిమాణంలో ఇస్తున్నారా? అని పరిశీలించారు. వంట గదిలో ఉడికించిన అన్నం, కూరల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించి, శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని, పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.అదే విధంగా గ్యాస్ సిలిండర్ సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. నేటి ఇంగ్లీష్ పరీక్షకు ప్రణాళికతో సన్నద్ధం కావాలని సూచించారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ప్రోత్సహిస్తూ, విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ పరిశీలనలో ఇంగ్లీష్ సీఆర్టి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాపాలనలో రైతు ఉత్సవాలు" ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వీక్షించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజాపాలన రైతు ఉత్సవాల' కార్యక్రమంలో భాగంగా ఆదివారం సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, తదితరులు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు జిల్లా పరిధిలోని అన్ని మండలాలోని రైతు వేధికలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేటిదొడ్డి రైతువేదికలో గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, మండల వ్యవసాయ అధికారి రాజవర్దన్ రెడ్డి, కేటిదొడ్డి, కొండాపురం గ్రామాల సర్పంచ్ లు, ఎఈఓలు, మండల నాయకులు , పంచాయతీ కార్యదర్శులు , పాతపాలెం రైతు వేధికలో తహసీల్దార్ కరుణాకర్, ఎస్ఐ శ్రీనివాసులు, మైలగడ్డ రైతు వేధికలో ఎంపీడిఓ రమణరావు, ఎంపీఓ రామన్ గౌడ్, ఏఈఓలు, అయా గ్రామ సర్పంచులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వీక్షించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించడం రాష్ట్రంలో ఆయిల్‌పామ్ తోటలు సాగు చేస్తున్న రైతులకు మరింత తోడ్పాటు లభిస్తుందన్నారు.అదే విధంగా రైతులకు రైతు భరోసా సహాయం ఒక ఎకరం వరకు భూమి ఉన్న 70 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి సీఎం రేవంత్ రెడ్డి తొలి విడతగా రూ. 3,590 కోట్లను నేరుగా విడుదల చేయడం జరిగిందన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

### తుడి అంజయ్య కన్వీనర్ జనగామ జిల్లా

### మార్చి 30న జనగామ జిల్లా మహాసభ

### హాజరుకానున్న కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 22 ప్రభాత ఉదయం)**



భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జనగామ జిల్లా సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశనికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్మిక రత్నా, శ్రమ శక్తి అవార్డ్ గ్రహీత గిన్నారపు మహేందర్, రాష్ట్ర కార్యదర్శి రసమల్ల కొమురయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పానుగంటి కాలేబు, జనగామ జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగిన్నారపు మహేందర్ మాట్లాడుతూ బిఎన్ఆర్కెఎస్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడి ఆదేశాల మేరకు మన కార్మిక సంఘాలు అన్ని ఏకం కావాలని, కార్మికులకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటాలు చేయాలన్నారు కేంద్ర ప్రభుత్వ నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ విడుదల విషయం లో కార్మిక సంక్షేమానికి కొరకరాని కొయ్యగా మారిందని, దేశ వ్యాప్తంగా పలు సంఘాలు ధర్నాలు, భారత్ బంద్ కు పిలుపును ఇచ్చిన పలితం లేకుండా పోయిందని, 1930 లో కార్మిక సంఘాల అనేక పోరాటాల ఫలితంగా ఎంతో మంది రక్తం చిందించి ఆత్మ బలిదానలు చేసిన ఎంతో మంది కార్మికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1930 నుండి చేసిన చట్టాలను ఎన్ని ప్రభుత్వాలు ఏర్పడినా చట్టాలను ఏ ప్రభుత్వం కూడా అట్టి చట్టాలను నిర్వీర్యం చేయలేదని కేంద్రం లో ఎన్డిఏ ప్రభుత్వం ఏర్పడి నుండి కార్మిక లోకానికి తీరని అన్యాయం చేస్తుందని, ఇప్పటి కైన మనం అన్ని సంఘాలు కలిసి సంఘటితమై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికు వ్యతిరేక విధానాలను ఎండగట్టి, కేంద్రం ప్రభుత్వం ను గద్దె దించాలని ఆవేదనను వ్యక్తం చేశారు. అన్ని గ్రామాల్లో సంఘాలు బలోపేతమై కేంద్ర ప్రభుత్వ వైఖరి ని ఖండించాలని కోరారు. అలాగే ప్రతి జిల్లాలో మహాసభలు నిర్వహించలన్నారు. ఈ నెల 30.వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభ ను, జనగామ జిల్లా కేంద్రం లోని జూబ్లీ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నామన్నారు.ఈ సభకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి, ఎంపీలు తదితర ఎమ్మెల్యే రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు. తోట సునీల్, కార్పెంటర్ జిల్లా అధ్యక్షులు దిగోజు సాంబచారి, వెల్డింగ్ సంఘం అధ్యక్షుడు బోట్ల శేఖర్, వెల్డింగ్ ఉపాధ్యక్షులు ఎండి రబ్బాలి, కార్యదర్శి నిమ్మతి శ్రీనివాస్ రెడ్డి, కో కన్వీనర్ లు నిర్మలా సత్యం, తిప్పరపు రామచందర్, గణిపాక లక్ష్మయ్య. తాండ్ర రాములు, తిప్పరపు ఉప్పలయ్య, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు.జెరిపోతుల కుమార్,.పంగా యకయ్య, తదితరులు పాల్గొన్నారు

## చైతన్య విల్లాస్ కాలనీ శ్రీ రామాలయంలో కొనసాగుతున్న శ్రీరామనవమి ఉత్సవాలు

### ఆలయంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న శ్రీరామనవమి ఏర్పాట్లు

**రాజేంద్రనగర్, మార్చి21 (ప్రభాత ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని చైతన్య విల్లాస్ కాలనీ లోగల శ్రీ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ శ్రీరామనవమి ఉత్సవాల అడక్ హాక్ కమిటీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక కాలనీవాసుల సమిష్టి సహకారంతో ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిరాడంబరంగా నిర్వహించటానికి ఏర్పాటు చేస్తున్నారు. రామాలయంలో జరగనున్న శ్రీరామనవమి వేడుకలకు చైతన్య విలాస్ కాలనీ పరిసర ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరుతున్నారు.



ఆలయంలో జరిగిన దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

# నీటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉంది

**తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి**

**తెలుగు-ప్రపంచ జల దినోత్సవం...**

**హైదరాబాద్, మార్చి 21(ప్రభాత ఉదయం)**



ప్రపంచ నీటి దినోత్సవంలోరైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి

ప్రపంచ నీటి దినోత్సవాన్ని, "నీరు లింగ సమానత్వం" అనే ఇతివృత్తంతో, వాటరేడ్ ఆర్గనైజేషన్ , ఇండియన్ సొసైటీ ఆఫ్ డ్రైలాండ్ అగ్రికల్చర్ , ఇండియన్ సొసైటీ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీర్స్, తెలంగాణ చాప్టర్ సహకారంతో హైదరాబాద్ లోని భారత వ్యవసాయ పరిశోధన మండలి క్రీడా లో జరుపుకున్నారు. పర్యావరణ వ్యవస్థను పునరుద్ధరించడం , వాతావరణ మార్పులకు గ్రామీణ సమాజాల స్థితిస్థాపకతను బలోపేతం చేయడం ద్వారా వారి జీవితాలను మార్చడానికి అంకితమైన ఒక ప్రముఖ భారతీయ లాభాపేక్షలేని ప్రభుత్వేతర సంస్థ . మరోవైపు, ఇండియన్ సొసైటీ ఆఫ్ డ్రైలాండ్ అగ్రికల్చర్ అనేది భారతదేశంలోని వర్షాధార ప్రాంతాలలో పరిశోధన, అభివృద్ధి మరియు మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాల స్వీకరణను ప్రోత్సహించడానికి అంకితమైన ఒక వృత్తిపరమైన సంస్థ.మంచినీటి ప్రాముఖ్యతను తెలియజేయడానికి మరియు వివిధ ప్రయోజనాల కోసం నీటి వనరుల సుస్థిర నిర్వహణను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవాన్ని పాటిస్తారు. ఈ సంవత్సరం ప్రపంచ నీటి దినోత్సవాన్ని "నీరు , లింగ సమానత్వం" అనే ఇతివృత్తంతో జరుపుకున్నారు నీటి లభ్యతకు, లింగ సమానత్వానికి మధ్య ఉన్న బలమైన సంబంధాన్ని ఇది నొక్కి చెబుతుంది. ప్రపంచవ్యాప్తంగా సురక్షితమైన నీరు, పారిశుధ్యం , పరిశుభ్రత సులభంగా అందుబాటులో లేనప్పుడు, మహిళలు మరియు బాలికలు అతిపెద్ద సవాలును ఎదుర్కొంటారు.కేవలం నీటి సేవల వినియోగదారులుగా మాత్రమే కాకుండా, నీటి పరిష్కారాలలో కేంద్ర స్థానంలో ఉంచడం అత్యవసరం కాబట్టి 2026లో 'నీరు ప్రవహించే చోట, సమానత్వం పెరుగుతుంది' అనే ఇతివృత్తంతో ప్రపంచ నీటి దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి హాజరయ్యారు.డాక్టర్ అరుణ్ డిఆర్డిఓ విశ్రాంత శాస్త్రవేత్త అయిన తివారీ గౌరవ అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా వ్యవసాయంలో నీటి సంరక్షణ ప్రాముఖ్యత మరియు సమర్థవంతమైన నీటి నిర్వహణపై అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ లోని ఐసీఏఆర్-సీఆర్డీఏలో ఒక రైతు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో రైతులు, మహిళా రైతులు, శాస్త్రవేత్తలు, సిబ్బంది మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో, డిఆర్ఎం విభాగాధిపతి డాక్టర్ కె.వి.రావు అతిథులకు స్వాగతం పలికి, ప్రపంచ నీటి దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈశ్వర్ కాలే, వివిధ నీటి పొదుపు సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి గ్రామాలలో నీటిని ఆదా చేయడానికి తాము ఎలా పనిచేశారో వివరించారు గ్రామాల్లోని రైతులకు మెరుగైన ప్రయోజనాలు పొందడంలో సహాయపడిన నీటి బడ్జెటింగ్ గురించి కూడా ఆయన వివరించారు.డైరెక్టర్ వి.కె. సింగ్ ప్రపంచ నీటి దినోత్సవం గురించి వివరించారు మరియు నీటిని ఆదా చేయడానికి, నీటిని మెరుగ్గా వినియోగించుకోవడానికి చెరువుల వాడకం వంటి క్రీడా అభివృద్ధి చేసిన సాంకేతికతలను వివరించారు. నీటి వృధాను తగ్గించడానికి సౌరశక్తి మరియు సూక్ష్మ నీటిపారుదల సాంకేతికతలను ఉపయోగించాలని, అలాగే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి సామర్థ్య పద్ధతులను ఉపయోగించాలని ఆయన సూచించారు.సోథరిన్ రీజియన్ సిజిడబ్ల్యుపికి చెందిన డాక్టర్ ఎస్.ఎస్ విట్టల భూగర్భ జలాలను మెరుగుపరచడానికి నరుల మ్యాపింగ్ ప్రాముఖ్యత , దేశంలోని వివిధ ప్రాంతాలలో చేసిన పనుల గురించి వివరించారు. ఆయన భూగర్భ జలాలను మెరుగుపరిచే రీచార్జింగ సమర్థవంతమైన నీటి నిర్వహణపై అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ లోని ఐసీఏఆర్-సీఆర్ఐడీఏలో ఒక రైతు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో రైతులు, మహిళా రైతులు, శాస్త్రవేత్తలు, సిబ్బంది, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.



మధురానగర్ లో కమ్యూనిటీ హాల్ భవనం ప్రారంభిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

## రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుంది

**మాజీ మంత్రి సబితా రెడ్డి**

**కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి:**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డి**

**మధుర నగర్‌లో కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**సరూర్ నగర్, మార్చి 21(ప్రభాత ఉదయం)**

కాలనీల్లో మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నామని మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి 57వ నాదర్‌గుల్ డివిజన్ పరిధిలోని ఆల్మాస్గూడ మధుర నగర్ కాలనీ ఫేజ్--3లో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే" అన్నట్టుగా పనులు ముందుకు సాగడం లేదని విమర్శించారు. మంత్రులు వేసిన శిలాఫలకాలు శిలాఫలకాలుగానే మిగిలిపోయాయని, కానీ పనులు మాత్రం ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమన్నారు.కాలనీలలో మిగతా అన్ని డివిజన్లో దోమల సమస్య తీవ్రంగా ఉందని, కనీసం ఈ ప్రభుత్వం మున్సిపల్ శాఖ మున్సిపల్ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని ఫాగింగ్ కూడా సరిగా చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇకనైనా ప్రజా సమస్యలు పట్టించుకోని సమక్షాన నిలబడాలని ఈ ప్రభుత్వానికి హితువు పలికారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ సమ్ రెడ్డి సప్న వెంకటరెడ్డి , పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, ఏనుగు రాంరెడ్డి, తుఫాన్ రెడ్డి , కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు పి. గిరిప్రసాద్ రావు ,గౌరవ అధ్యక్షులుఎం.వెంకట్ రెడ్డి, జనరల్ సెక్రెటరీటె.రామ్ రెడ్డి, ట్రెజరర్ పి.రిషిత్రశ్రీ, బాలకృష్ణారెడ్డి,పి .రాజశేఖర్రెడ్డి,రఘు నాథ్ రెడ్డి .మూలమళ్ల యుగంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం:

**మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్**

**కొత్తకోట, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ప్రతి సంవత్సరం బడ్జెట్లో 20 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి.. ప్రస్తుత బడ్జెట్ లో బీసీలకు తీవ్ర అన్యాయం చేసి నయవంచనకు పాల్పడిందని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ,మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ ,సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాసులు అన్నారు. ఆదివారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ 3 లక్షల 24 వేల 234 కోట్లు ఉండగా..అందులో బీసీలకు 12 వేల 511 కోట్లు కేటాయించి మోసం చేసిందని విమర్శించారు.తెలంగాణలో బీసీలు 56 శాతం ఉండగా కేవలం 4 శాతం కూడా నిధులు ఖర్చు పెట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.మొదటి ఏడాది బీసీలకు 9 వేల కోట్లు కేటాయించి 3వేల కోట్లు కూడా ఖర్చు పెట్టలేదని,రెండవ సంవత్సరం 11వేల 400 కోట్లు కేటాయించి కేవలం 2500 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదని..మొన్న ప్రవేశపెట్టిన ప్రస్తుత మూడవ బడ్జెట్లో 12వేల 511 కోట్లు కేటాయించి తీవ్ర అన్యాయం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ఎన్నికలలో, మేనిఫెస్టోలో బీసీలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి మాట తప్పిందని విమర్శించారు. మూడు సంవత్సరాల లో 60 వేల కోట్ల బడ్జెట్ బీసీలకు రావాల్సి ఉండగా కేవలం 30 వేల కోట్లకే పరిమితమైందని అందులో ఖర్చు పెట్టింది 5500 కోట్లు మాత్రమే అన్నారు. బీసీలకు ఖర్చుపెట్టిన బడ్జెట్ వివరాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా శ్వేత పత్రం ద్వారా విడుదల చేసి తమ చిత్తశుద్ధిని చాటాలని కోరారు. దీంతోపాటు మైనార్టీ వర్గాలకు, ఎస్సీ,ఎస్టీ వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో తీవ్ర అన్యాయం చేసిందని.. బడ్జెట్ ను మరోసారి సవరించి సబ్బండ వర్గాలకు న్యాయం చేస్తూ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి ,బిఆర్ఎస్ అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అడ్వకేట్ యాదగిరి,వినోద్ సాగర్,కిరణ్ మాదిగ,పామాపురం మాజీ ఎంపిటిసి గులాబీ గోవింద్,మాజీ కోఆప్షన్ సభ్యులు వసీం ఖాన్,వహీద్ అలీ,అద్వాని శ్రీనివాసులు,లక్ష్మన్న , రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రాలు ప్రజలకు వేసవిలో దాహార్తిని తీరుస్తాయి

**ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.. చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల**

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 21(ప్రభాత ఉదయం)**

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మీ నర్సింహులు యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాత బస్టాండులో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల మాట్లాడుతూ.. తన కుమారుడు సాయి సాకేత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మీ ఎలాంటివి వృధా ఖర్చులు పెట్టకుండా ప్రస్తుతం వేసవికాలం సందర్భంగా ప్రజలకు ఉపయోగకరమైన చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో ప్రజల దహార్తిని తీర్చేలా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. అదే విధంగా వివిధ స్వచ్ఛంద సంస్థలు సైతం చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, వేణుగోపాల్, మాజీ పీఏసిఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు .




## పారా టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో నేషనల్‌కు సెలెక్ట్ అయిన జనగామ జిల్లా విద్యార్థులు

**అంగ వైకల్యంతో బాధపడుతున్న విద్యార్థులకు ఉచితంగా శిక్షణ**

**కోచ్ ఎండి. అబ్బాస్**

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 22(ప్రభాత ఉదయం)**

పారా టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో జనగామ జిల్లాకు చెందిన అబ్బాస్ టైక్వాండో అండ్ బాక్సింగ్ అకాడమీ విద్యార్థులు పాల్గొని స్టేట్ లెవెల్‌లో పతకాలు సాధించి నేషనల్‌కు సెలెక్ట్ అయ్యారు. గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు జి.చరణ్, బి. నిఖిల్, బానోతు స్నేహ, బానోతు శ్రేయ, సిద్దు వివిధ కేటగిరీలలో సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా కోచ్ ఎండి. అబ్బాస్ మాట్లాడుతూ, ఈ నెల 28, 29 తేదీలలో కర్ణాటకలో నేషనల్ లెవెల్ పోటీలకు జనగామ పారా టైక్వాండో విద్యార్థులు సెలెక్ట్ కావడం జరిగిందని, ఇంకా ఎవరికైనా పారా టైక్వాండో నేర్చుకోవాలని ఆసక్తి ఉన్న, అంగ వైకల్యంతో బాధపడుతున్న విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తానని తెలియజేశారు. నాకు, నా విద్యార్థులకు సపోర్టుగా ఉన్న మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.





అల్మాస్ గూడ శ్రీ శ్రీ హోమ్స్ లో స్విమ్మింగ్ పూల్ ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి

## జిహెచ్ఎంసి విలీనం సరే... మరి సదుపాయాలు ఎక్కడ?

**ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**గతంలో మంజూరైన నిధుల అభివృద్ధి అడ్డుకుంటున్న కాంగ్రెస్**

**అద్వానంగా పారిశుధ్యం... పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు.. ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**మహేశ్వరం (అల్మాస్ గూడ) , మార్చి 21 (ప్రభాత ఉదయం)**

మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి నాదర్‌గుల్ 57 వ డివిజన్ పరిధిలోని ఆల్మాస్గూడ శ్రీశ్రీ హోమ్స్‌లో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా రెడ్డి మాట్లాడుతూ... జిహెచ్ఎంసి పరిధిలో విలీనం చేసినప్పటికీ, కాలనీలలో ఏర్పాటు చేయాల్సిన ప్రాథమిక సదుపాయాలు కల్పించడం లేదని ఆరోపించారు . గతంలో మాజీ సీఎం కేసీఆర్ హయాంలో మంజూరైన నిధులు , అభివృద్ధి పనులను ప్రస్తుతం అడ్డుకుంటున్నారని విమర్శించారు. టెండర్లు పిలిచినా వాటిని రద్దు చేయడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయని అన్నారు. కాలనీలో సానిటేషన్ సిబ్బంది సరైన విధంగా పని చేయకపోవడంతో చెత్త పేరుకుపోయి, దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కనీసం ప్రాథమిక సమస్యలు కూడా పరిష్కరించలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు రంజిత్ కుమార్ గౌడ్ , పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, ఏనుగు రాంరెడ్డి, తుఫాన్ రెడ్డి , కాలనీవాసులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



సుధాకర్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందజేస్తున్న రామచంద్రారెడ్డి , శేషంపల్లి నరసింహులు లు

## గద్వాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా కాపులకుంట సుధాకర్ రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 21 (ప్రభాత ఉదయం)**

మున్నూరు కాపు సంఘజ జిల్లా నూతన అధ్యక్షుడిగా కాపులకుంట సుధాకర్ రెడ్డి ఎన్నికయ్యారు. గతంలో జిల్లా అధ్యక్షులుగా ఉన్న జి. వేణు గోపాల్ తన పదవికి రాజీనామ చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా కాపులకుంట సుధాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడిని ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు



జిల్లా సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన సుధాకర్ రెడ్డి సన్మానిస్తున్న సంఘం సభ్యులు